
విజయం
· అక్షర సమరానికి నాంది..
పేజీలు : 08
ఖమ్మం | భద్రాద్రి | కొత్తగూడెం
ఆదివారం /జూన్ 18 / 2023
https://vijayamdaily.com



### ఆదివాసీల అభివృద్ధి ప్రదాత

# కేసీఆర్

## కేసీఆర్ వల్లే గిరిజనుల జీవితాల్లో మార్పు

- ఆదివాసీల గురించి ఆలోచించిన మహా నాయకుడు
- తండాలు గ్రామ పంచాయతీలుగా మార్పు
- గతంలో గిరిజన గ్రామాల్లో నామ ముత్తయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్య సేవలు
- గిరిజనుల ఇబ్బందులు, రోగాలు దగ్గరగా చూశా ..
- భద్రాచలం గిరిజన దినోత్సవంలో ఎంపీ నామ నాగేశ్వరరావు

➤ వివరాలు 02లో..




భద్రాచలం, జూన్ 17 (విజయం న్యూస్):

ఆదివాసీల గురించి ఆలోచించి, పెద్ద ఎత్తున అభివృద్ధి చేసిన మహా నాయకుడు సీఎం కేసీఆర్ మాత్రమేనని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. భద్రాచలంలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం జరిగిన గిరిజనోత్సవంలో ఎంపీ నామ మాట్లాడారు. గిరిజన, ఆదివాసీ ల సమగ్రాభివృద్ధికి కేసీఆర్ పెద్ద పీట వేశారని అన్నారు. తెలంగాణా వచ్చిన తర్వాత గిరిజనుల జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకొచ్చిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు.




## రాహుల్ గాంధీతో చర్చలు సఫలం..?

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హస్తం గూటికి చేరడం ఖాయమైంది.. రాహుల్ గాంధీ సమక్షంలో బీఆర్ఎస్ అసమ్మతి నేతల్లో 'ఆ నలుగురు' కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు అంగీకరించారు. రాహుల్ గాంధీతో డీకే శివన్న దూత ఆధ్వర్యంలో జరిగిన జూమ్ మీటింగ్ లో జరిగిన చర్చలు సఫలమైయ్యాయి.. కాగా ఈనెల 22న ఢిల్లీలో సోనియాగాంధీ నివాసంలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో ఆ నలుగురు నేతలు సమావేశం కానున్నారు.

➤ వివరాలు 02లో..

- జూమ్ మీటింగ్‌లో రేవంత్, భట్టి, రాహుల్, డీకే శివన్న
- పార్టీలో చేరనున్న 'ఆ నలుగురు'
- పొంగులేటి వర్గానికి 8స్థానాలు
- జూపల్లి క్రిష్ణారావు 2 స్థానాలు..దామోదర్ రెడ్డికి 1 స్థానం
- ఖమ్మంలో 'ఆ నలుగురు' జాయినింగ్
- భట్టి పాదయాత్ర ముగింపు సభకు భారీ జనసమీకరణ
- ఆ సభకు హాజరువ్వనున్న 'ఆ నలుగురు'

# తండాలను పంచాయతీలు మార్చింది కేసీఆర్

## గిరిజన తండాలకు గుర్తింపునిచ్చింది తెలంగాణ సర్కార్

- పంచాయతీల హోదాతో గిరిజనులకు పాలనాధికారం కల్పించాం
- గిరిజనుల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎనలేని ప్రాధాన్యత ఇస్తున్నారు
- రఘునాథపాలెంలో 17గ్రామ పంచాయతీలు ఉండగా 37 గ్రామాలకు పెంచుకుని వాటిలో 20 తండాలను కొత్త గ్రామాలుగా మార్చినం
- ఒక్కో భవనానికి రూ.20 లక్షలు చొప్పున మొత్తం రూ.1.40 కోట్ల విలువైన భావనల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పువ్వాడ



ఖమ్మం ప్రతినిధి, జూన్ 17(విజయం న్యూస్):

గిరిజనుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తున్నదని, తండాలకు పంచాయతీల హోదాతో గిరిజనులకు పాలనాధికారం కల్పించిన ఘనత సిఎం కేసీఆర్ దేనని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం గిరిజన దినోత్సవం సందర్భంగా రఘునాథపాలెం మండలం లచ్చిరాం తండా, దొనబండ, మంగ్య తండా, కెవి బంజర, మూలగూడెం గ్రామం, ఎన్ వి బంజర, రజబ్ అలీ నగర్ గ్రామాల్లో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి, ఒక్కో గ్రామ పంచాయతీకి రూ. 20 లక్షలు చొప్పున మొత్తం రూ. 1.40 కోట్ల విలువైన నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.

➤ వివరాలు 05లో..

# రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయండి

## వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ సీఎస్ శాంతికుమారి

**ఖమ్మం, జూన్ 17(విజయం న్యూస్):**

రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చేపట్టే మంచినీళ్ళ పండుగ, హరితోత్సవం, విద్యా దినోత్సవం, ఆధ్యాత్మిక దినోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి టెలీ కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, ఆదివారంనాడు తెలంగాణ మంచి నీళ్ల పండుగ ఘనంగా జరపాలని అన్నారు. జిల్లాలోని వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ లను విద్యార్థులు సందర్శించే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. సమైక్య రాష్ట్రంలో తెలంగాణ ఎదుర్కొన్న తాగునీటి ఎద్దడి నుంచి నేడు మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్లాలు బిగించి ఉచితంగా స్వచ్ఛమైన సురక్షితమైన నీటిని సరఫరా చేస్తున్న తీరును వివరించాలని సీఎస్ తెలిపారు. జూన్ 19న సోమవారం తెలంగాణ హరితోత్సవం పెద్దఎత్తున చేపట్టాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా



అన్ని గ్రామాలు, పట్టణాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించాలన్నారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంచడానికి పెద్ద ఎత్తున జరిగిన కృషిని, తద్వారా అడవులు పెరిగిన తీరును ప్రజల్లో వివరించాలన్నారు. గుంతలు తీయడం, మొక్కలను తరలించడం పూర్తి చేయాలన్నారు. జూన్ 20న విద్యా దినోత్సవంన మన ఊరు- మన బడి కార్యక్రమంలో పూర్తయిన పాఠశాలల పునః ప్రారంభం చేపట్టాలన్నారు. సిద్ధంగా ఉన్న రీడింగ్ రూంలు, డిజిటల్ తరగతుల ప్రారంభోత్సవం చేయాలన్నారు. విద్యార్థులకు వ్యాస రచన, చిత్రలేఖనం, పాటల పోటీలు నిర్వహించాలన్నారు. ఈ నెల 21 న ఆధ్యాత్మిక దినోత్సవం రోజున అన్ని మతాలకు సంబంధించిన ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించాలని అన్నారు. టెలీ కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, జిల్లాలో 3 వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ లు ఉన్నట్లు, వీటిని అలంకరించినట్లు, విద్యార్థులు సందర్శించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. త్రాగునీటి విషయమై నాడు, నేడు పరిస్థితులు ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. హరితోత్సవంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటుటకు ప్రదేశాలు గుర్తించినట్లు, మొక్కలు నాటుటకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పచ్చదనం పై నాడు, నేడు పరిస్థితులు, పచ్చదనం పెంపుపై అవగాహన చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఆధ్యాత్మిక దినోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు, గుర్తించిన ఆలయాలు, మసీదులు, చర్చిలో ప్రత్యేక పూజలు, ప్రార్థనలకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన అన్నారు. దశాబ్ది వేడుకలు షెడ్యూల్ ప్రకారం విజయవంతం చేస్తామని కలెక్టర్ అన్నారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, డీఆర్డీఓ విద్యాచందన, ఆర్ఎంఓ రాజశేఖర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలను ఇబ్బందులో పెట్టోద్దు



- రెవెన్యూ సమస్యలను సత్వరమే పరిష్కరించండి
- రెవెన్యూ కార్యాలయ సిబ్బందికి ఆధేశించిన ఎమ్మెల్యే
- కూసుమంచి తహసీల్దార్ కార్యాలయంను తనిఖీ చేసిన ఎమ్మెల్యే

**(కూసుమంచి-విజయం న్యూస్)**

రెవెన్యూ కార్యాలయంకు వచ్చేవారందరు చాలా వరకు నిరుపేదలు ఉంటారని, వారిని ఇబ్బందులకు గురి చేయకుండా, తక్షణమే వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నం చేయాలని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సూచించారు. శనివారం కూసుమంచి మండల కేంద్రం లోని ఎమ్మార్వో ఆఫీస్ ని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి తనిఖీ చేశారు. ఈసందర్భంగా సిబ్బందితో మాట్లాడారు. అక్కడ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలపై వచ్చిన బాధితులు, రైతులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. కుల, ఆధాయ ధ్రువీకరణ పత్రాల విషయంలో జాప్యం జరుగుతుండటంతో వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మీకు ఉద్యోగం ఇచ్చింది ప్రజలకు పని చేయటం కోసమే కుల,ఆదాయ పత్రాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆలస్యం చేయకుండా సాధ్యమైనంత త్వరగా ఇవ్వాలని ఆదేశించారు. కుల,ఆదాయ పత్రాల కోసం ప్రజలు రోజుల తరబడి కార్యాలయం చుట్టు తిరుగుతున్నట్లు తెలిసిందని, వారి సమస్యను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. డెటా ఎంట్రీ విషయంలో సర్వర్ ఆలస్యంగా వస్తుందని, సర్వర్ జాప్యం వల్ల కుల, ఆదాయ పత్రాలు ఆలస్యమవుతున్నాయని తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది ఎమ్మెల్యే ద్రుష్టికి తీసుకెళ్ళారు.

# ఉపాధి హామీ కూలీలకు వాటర్ బాటిల్స్ మజ్జిగ వితరణ

**తల్లాడ జూన్17 (విజయం న్యూస్)**

తల్లాడ మండల పరిధిలోని అంబేద్కర్ నగర్ పంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ కూలీలకు గ్రామ సర్పంచ్ జొన్నలగడ్డ కిరణ్ బాబు వాటర్ బాటిల్స్, మజ్జిగ వితరణ చేశారు.

సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆదేశాల మేరకు ఉపాధి హామీ పని ప్రదేశం వద్దకు వెళ్లి కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారంగా ఎండవేడికి తట్టుకునేలా వాటర్ బాటిల్స్ మజ్జిగ ప్యాకెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ , ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలను పరిష్కరించాలి

### సిపిఎం భద్రాచలం కన్వీనర్ మచ్చ వెంకటేశ్వర్లు

**ములుగు/నూగూరు వెంకటాపురం/జూన్ 17(విజయం న్యూస్):**

ప్రజల సమస్యలను పోరాడి పరిష్కరించాలని సిపిఎం పార్టీ భద్రాచల నియోజకవర్గ కన్వీనర్ మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. వెంకటాపురం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో గ్యానం వాసు అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం జరిగింది.ఈ సమావేశంలో మచ్చ మాట్లాడుతూ.. ఇల్లు, ఇంటి స్థలం లేని నిరుపేదలకు ప్రభుత్వం స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్థలాల్లో ఇండ్లు నిర్మించుకున్న వారికి పట్టాదారు పాస్ పుస్తకం మంజూరు చేయాలన్నారు. తునికాకు బోనస్ లు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. వెంకటాపురం మండల పార్టీ ఇంచార్జ్ బీరెడ్డి సాంబశివ, మండల కార్యదర్శి కుమ్మరి శ్రీను, సీనియర్ నాయకులు వంక రాములు,జిల్లా కమిటీ సభ్యులు దావూద్,జిల్లా కార్యవర్గ సభ్యులు రత్నం, రాజేందర్,మండల నాయకులు కట్ల చారి,పర్షిక రాంబాబు,కంటెం సత్యం, తదితరులు పాల్గొన్నారు.



## పోలీసులు ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నీ ప్రారంభం..

**ములుగు/నూగురు వెంకటాపురం/జూన్ 17(విజయం న్యూస్):**

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పోలీసుల ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ ను మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో నిర్వహించారు. రెండు రోజులపాటు జరిగే టోర్నమెంట్ ను వెంకటాపురం వృత్తలాధికారి కాగితోజు శివప్రసాద్ చేతుల మీదుగా శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యతో పాటు క్రీడల్లో కూడా నైపుణ్యతను ప్రదర్శించాలన్నారు. క్రీడలు శరీర దృఢత్వాన్ని పెంపొందిస్తాయన్నారు. అనంతరం యువతకు వాలీబాల్ కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కొప్పుల తిరుపతిరావు, సిఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, ఏఎస్ఐ పురుషోత్తం,పోలీస్ సిబ్బంది,సిఆర్పిఎఫ్ సిబ్బంది,పీడీలు నాగేంద్ర, హనుమంతురావు, వివిధ గ్రామ పంచాయతీల యువత, తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్టోరోల్ సంబంధ డోర్ టు డోర్ సర్వే ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

ఖమ్మం, జూన్ 17(విజయంన్యూస్):

ఎలక్టోరోల్ సంబంధ డోర్ టు డోర్ సర్వే ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం ఐడిఓసి లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఆర్.ఓ.లు, తహసీల్దార్లు, బూత్ లెవల్ సూపర్వైజర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సర్వే ప్రక్రియ లో పురోగతి, ఫారం-6,7,8 ల పరిష్కారం పై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డోర్ టు డోర్ సర్వే వేగంగా జరుగుతున్నట్లు, నిర్ధారిత లక్ష్యాన్ని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. బూత్ లెవల్ అధికారులు డోర్ టు డోర్ సర్వే లో చేపట్టాల్సిన అంశాలపై పూర్తి అవగాహన కల్గివుండాలన్నారు. ఇంట్లో ఓటు హక్కు కు అర్హత ఉండి, ఓటు హక్కు లేని వారిని గుర్తించి ఫారం-6 సేకరించాలన్నారు. షిఫ్టెడ్, మరణించిన ఓటరు వివరాలు సేకరించాలన్నారు. దివ్యా%శీ%గులు, 80 సంవత్సరాల పై వయస్సు వారిని గుర్తించి, మార్క్ చేయాలన్నారు. ప్రతి ఇంటి నుండి మొబైల్ నెంబర్ సేకరించాలన్నారు. పెండింగ్ ఫారం 6, 7, 8 లపై పరిశీలన పూర్తి చేసి, త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, శిక్షణా సహాయ కలెక్టర్లు రాధిక గుప్తా, మయాంక్ సింగ్, కలెక్టరేట్ ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ కార్యాలయానికి శంకుస్థాపన చేసిన ఎంపీపీ దొడ్డ

**తల్లాడ జూన్17 (విజయం న్యూస్)**

తల్లాడ మండలంలోని మల్సూర్ తండా గ్రామంలో గ్రామపంచాయతీ నూతన కార్యాలయ భవన నిర్మాణానికి శనివారం తల్లాడ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామపంచాయతీలకు అధికంగా నిధులు మంజూరు చేస్తూ గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. అంతేకాకుండా పంచాయతీ కార్యాలయాలు ఏర్పాటుకు నిధులు మంజూరు చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకుంటున్నారన్నారు గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం గిరిజనుల పండుగలో ఆయన పాల్గొని వారితో గడిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్రారెడ్డి గ్రామ సర్పంచ్ మాలోతు కళ్యాణి ఎంపీటీసీ మోహన్ సెక్రటరీ వార్డు మెంబర్లు సిబ్బంది పాల్గొన్నారు.




## ఉపాది కూలీలకు సౌకర్యాలు కల్పన

### లక్ష్మీపురం సర్పంచ్ ఓబుల సీతరామిరెడ్డి

**తల్లాడ జూన్17 (విజయం న్యూస్)**

తల్లాడ మండలం లక్ష్మీపురం గ్రామంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సూచన మేరకు శనివారం ఉపాధి హామీ కూలీలకు రాజ్య సభ సభ్యులు బండి. పార్థసారధి రెడ్డి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య స్వంత ఖర్చుతో వారి ఇద్దరి సహకారంతో స్టీల్ వాటర్ బాటిల్స్,మజ్జిగ పెకెట్లు, స్వీట్స్, ను గ్రామ సర్పంచ్ శ్రీ ఒబుల సీతారామిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో లక్ష్మీపురం గ్రామనికి చెందిన ఉప సర్పంచ్ శీలం ముతా రెడ్డి, గ్రామ కార్యదర్శి వేము ఉషారాణి, ఫిల్డ్ అసిస్టెంట్ విజయ్ రాజు, గ్రామ పంచాయతీ సిబ్బంది ,గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ

**తల్లాడ జూన్17 (విజయం న్యూస్)**

తల్లాడ మండలం పాత మిట్టపల్లి గ్రామంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి,మువ్వా,కొండూరు సుధాకర్ అనుచరులు అభిమానులు,సర్పంచ్ మాగంటి కృష్ణయ్య ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పాకెట్స్, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుత్తికొండ అన్నమ్మ, కన్నెపోగు విజయ, మండెపుడి అప్పారావు, పోట్రు శ్రీనివాసరావు, మాగంటి వెంకటేశ్వర్లు, శ్రీను, సిద్దారెడ్డి, పోట్రు నరసింహారావు, కటకాల శ్రీను,హనుమంతు,రామకృష్ణ, వెంకటేశ్వరరావు, ఐశ్వరావు,మోదుగు బలరాం, నాగరాజు, సమ్మి ,నాగబాబు, సైదులు ,పిచ్చయ్య ,కృష్ణ , గోవింద్ మహేష్, బాలకృష్ణ, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు ప్రభుత్వ పారదర్శకత అవసరం

**ప్రజలకు ఇబ్బందులు లేని సేవలందించండి**
**ధరణి రాకతో రైతుల సమస్యల పరిష్కారమవుతున్నాయి**
**కలెక్టర్ వి.పి.గౌతమ్**

**ఖమ్మం, జూన్ 17(విజయంన్యూస్):**

ప్రభుత్వంలో పారదర్శకత, సామర్థ్యాన్ని పెంచడంతో పాటు, భూమి రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు, ఆస్తుల బదిలీలకు జవాబుదారితనం, సురక్షితమైన, ప్రజలకు ఇబ్బంది లేని సేవలు అందించడానికి ధరణి పోర్టల్ రాష్ట్రంలో ప్రవేశపెట్టినారు. ధరణి పోర్టల్ లో ఖమ్మం జిల్లాలో భూ సంబంధిత విషయాల ప్రక్రియలో వేగవంతం, రైతుల భూ సమస్యలకు పరిష్కారం కలుగుతుంది. ధరణితో ఎన్నో సంవత్సరాలుగా అపరిష్కృతంగా వున్న భూ సమస్యలు పరిష్కరించబడుచున్నాయి. భూ రికార్డుల్లో పేర్లు నమోదు కాక, ఎన్నో సంవత్సరాలుగా ప్రభుత్వ ఫలాలు అందనటువంటి వారికి ధరణి పోర్టల్ రాకతో సమస్య పరిష్కారమై, ప్రభుత్వ ఫలాలు వారికి దక్కుతున్నాయి. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం అయ్యవారిగూడెం గ్రామ సర్వేనెం. 283, 284, 285, 286, 290, 291, 292 లు గ్రామ సమూహి భూములు. అట్టి భూములను గత (50) సంవత్సరాలుగా గ్రామస్తులు ఎకరము/అర ఎకరము చొప్పున సాగు చేసుకుంటున్నారు. కాని అట్టి భూములకు రైతుల పేర్లు రెవెన్యూ రికార్డులో నమోదు చేయకపోవడం చేత, ఏ విధమైన టైటిల్ లేనందున ప్రభుత్వం నుండి రైతుబంధు, రైతుభీమా, ఋణమాఫీ తదితర





లబ్ది ఏమి ఈ రైతులు పొందడం లేదు. ఇట్టి విషయం జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ దష్టికి రాగా, ఈ సమస్యను "బల్క్ ఇష్యూ"లో చేర్చి ప్రతిపాదనలు సమర్పించవలసినదిగా ఆదేశించారు. అట్టి ఆదేశాల ప్రకారము (117) మంది రైతులకు 81.25 ఎకరాలకు అసైన్‌మెంట్ పట్టాలు మంజూరు చేసి వారందరి పేర్లు రెవెన్యూ రికార్డుల్లో చేర్చుట వలన, ప్రభుత్వం నుండి రైతుబంధు, రైతుభీమా, ఋణమాఫీ వంటి అన్ని లబ్ది ఫలాలు పొందేందుకు వీలుకలిగినది. రైతులకు ఈ ధరణి పోర్టల్ ద్వారానే న్యాయం కలిగిందని, ధరణితోనే సాగులో వున్న భూములకు హక్కులు పొందగలిగామని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇలాగే ఇదే ఎర్రుపాలెం మండలంలోని జమలాపురం గ్రామంలో 1974 సంవత్సరములో (130) సభ్యులతో హరిజన /లంబాడ ఫామింగ్ కో ఆపరేటీవ్ సొసైటి ఏర్పాటు చేసియున్నారు. సొసైటీ సభ్యులు సమిష్టి వ్యవసాయం చేసుకొనుటకు గాను 150 ఎకరాలు అసైన్‌మెంట్ పట్టాను అప్పటి మధిర తహశీల్దారు ఇచ్చియున్నారు. కమిటి అట్టి భూమిని సభ్యులు 0.20 గుంటల చొప్పున పంచుకొని వ్యవసాయం చేస్తున్నారు. లబ్దిదారుల పేర్లు రెవెన్యూ రికార్డుల యందు నమోదు కాకపోవడం చేత ప్రభుత్వం నుండి వచ్చే రైతుబంధు, రైతుభీమా, ఋణమాఫీ తదితర ఫలాలు లబ్ది పొందలేకపోయారు. ఇట్టి విషయము జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు. ఈ సమస్యను బల్క్ ఇష్యూగా గుర్తించి వెంటనే ప్రతిపాదనలు సమర్పించవలసినదిగా కలెక్టర్ ఆదేశించారు. 56 ఎకరాలకు గాను (123) మంది సొసైటీ సభ్యులకు అసైన్‌మెంట్ పట్టాలను మంజూరు చేయడం జరిగినది. లబ్దిదారులకు ఈ-పాస్‌పుస్తకాలు వచ్చాయి. 50 సంవత్సరాల నుండి పెండింగ్ వున్న సమస్యకు ధరణి పోర్టల్‌తో పరిష్కారం లభించింది. రైతులు ఈ ధరణి ద్వారానే తమకు పట్టాలు వచ్చినట్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ ఎర్రుపాలెం మండలం అయ్యవారిగూడెం, జమలాపురం గ్రామ రైతుల బల్క్ ఇష్యూను పరిష్కరించి రైతులకు భూమిహక్కు పత్రాలను తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జూన్ 10న సుపరిపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ లింగాల కమలరాజుతో కలిసి అందజేశారు. ధరణి పోర్టల్‌తో భూ సమస్యకు మార్గం సుగుమమయి, అన్ని ప్రయోజనాలకు అర్హులు కావడంతో రైతులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

# గిరి గూడేల్లో గిరిజనోత్సవం

**ములుగు/నూగూరు వెంకటాపురం/జూన్ 17(విజయం న్యూస్):**

రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గిరిజనోత్సవాన్ని గిరిజన గ్రామాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామ పంచాయతీలకు కేటాయించిన ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో ఈ ఉత్సవాలు జరిగాయి. మండలంలోని ఆలుబాక, రామచంద్రపురం, వీరభద్రవరం, సూరవేదు,పలు గ్రామపంచాయితీలో పండగ వాతావరణం నెలకొంది. గిరిజనుల సాంప్రదాయ పద్ధతిలో మేళ తాళాలతో ఊరేగింపుగా బయలుదేరి గ్రామంలో గల ఆదివాసీల కుల దైవాలను దర్శించుకున్నారు. దైవ సన్నిధిలో ముగ్గులను వేసి, తోరణాలతో అలంకరించారు. గిరిజన పూజారుల ఆశీర్వచనాన్ని అందుకున్నారు.అనంతరం ఆయా పంచాయతీ సర్పంచుల అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి




కోసం తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రత్యేక అధికారులు వివరించారు. ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. గిరిజన పెద్దలను, పూజారులను,సర్పంచులను, వార్డు మెంబర్లను శాలువతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ప్రత్యేక అధికారులు తహసిల్దార్ అంటి నాగరాజు, కట్టం రామ్మూర్తి, సర్పంచులు అట్టం సత్యనారాయణ, పూజారి ఆదిలక్ష్మి,కుంజ గంగ, మడకం సమ్మక్క, పంచాయతీ కార్యదర్శులు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంప రాంబాబు,అంగన్వాడి ఉపాధ్యాయురాలు, ఆశ కార్యకర్తలు, గిరిజన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తండాలను పంచాయతీలు మార్చింది కేసీఆర్

**మొదటి పేజీ తరువాయి..**

ఆయా గ్రామాల్లో గిరిజన మహిళలు తమ సంప్రదాయ నృత్యాలతో మంత్రి పువ్వాడకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రజబ్ అలీ నగర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ, తండాలకు గ్రామ పంచాయతీ హెూదా కల్పించి బంజారాల చిరకాల వాంఛను నెరవేర్చారని, దీనివల్ల తండాలను గిరిజనులే సర్పంచులు, వార్డ్ మెంబర్లుగా ఎన్నికై పాలించుకుంటున్నారని తెలిపారు. రఘునాథపాలెం మండలంలో 17 గ్రామ పంచాయతీలు ఉండగా వాటిని 37 గ్రామాలకు పెంచుకున్నామని, వాటిలో 20 తండాలను కొత్త గ్రామాలుగా మార్చి స్వయం పాలనా చేసుకునే విధంగా అవకాశం కల్పించడం జరిగిందన్నారు. నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పడిన తండాలలో రూ. 20 లక్షల చొప్పున నిధులతో నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ భవనాలు అభివృద్ధికి బాటలు వేస్తాయని మంత్రి తెలిపారు. దేశంలోనే మరెక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో బంజారాల సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, హైద్రాబాద్ లో బంజారా లకు ఆత్మగౌరవం కల్పించే విధంగా ప్రభుత్వం బంజారా భవన్ నిర్మిస్తున్నదని, గిరిజనుల అభ్యున్నతే ధ్యేయంగా అనేక కార్యక్రమాలు



అమలు చేస్తున్నట్లు ఆయన వివరించారు. అడవి బిడ్డలైన బంజారాల కష్టాలు తెలిసిన వ్యక్తిగా ముఖ్యమంత్రి కేసీఆర్, వారి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని మంత్రి గుర్తు చేశారు. ప్రతి తండాకు రోడ్డు సదుపాయం ఏర్పడిందని, 100 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగిస్తున్న గిరిజన కుటుంబాలకు ఉచిత విద్యుత్ అమలవుతోందని గుర్తు చేశారు. అన్నింటికి మించి గిరిజన బిడ్డలకు అధునాతన సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్యా బోధన అందాలనే తాపత్రయంతో కొత్తగా ఎస్టీ రెసిడెన్షియల్ స్కూల్స్, ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ప్రభుత్వ సంకల్పంతో ప్రస్తుతం ప్రతి ఏటా సుమారు లక్ష మంది వరకు గిరిజన బిడ్డలు ప్రపంచంతో పోటీ పడే స్థాయిలో నాణ్యమైన విద్యను అభ్యసిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. ఆరు శాతానికి పరిమితమైన గిరిజన రిజర్వేషన్ ను జనాభా ప్రాతిపదికన పది శాతానికి పెంచిన ఫలితంగా విద్యా, ఉద్యోగావకాశాలు మెరుగుపడ్డాయని అన్నారు. అన్నింటికీ మించి గిరిజన తండాల్లోని ప్రతి గుడిసె, ప్రతి ఇంటికి ప్రభుత్వం కుళాయిల బిగించి మిషన్ భగీరథ ద్వారా రక్షిత మంచినీటిని అందిస్తోందని, దీనివల్ల అడవి బిడ్డలకు విష జ్వరాలు, అనారోగ్యాల బారిన పడే పరిస్థితి దూరమయ్యిందని అన్నారు. గ్రామ పంచాయతీలకు నేరుగా నెలనెల నిధులు మంజూరు చేస్తూ మన గ్రామాలను మనమే అభివృద్ధి చేసుకునే సౌలభ్యం కలిగిందన్నారు. నేడు గ్రామాలు పట్టణాలకు దీటుగా అభివృద్ధి చెందాయని, గ్రామాల్లో రోడ్లు, మంచినీరు, విద్యుత్, ప్రాథమిక విద్యా, ప్రాథమిక ఆరోగ్యం వంటి అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. నేడు గ్రామాలు పట్టణాలతో అభివృద్ధితో పోటీపడుతున్నాయని, అభివృద్ధి చెందిన గ్రామ పంచాయతీలను కేంద్ర ప్రభుత్వమే గుర్తించి అవార్డులు అందజేస్తున్న స్థాయికి మన గ్రామాలు ఎదిగాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తూ



అత్యధిక నిధులు కేటాయిస్తూ, అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు మంత్రి అన్నారు. గ్రామాలలో మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు, గ్రామ గ్రామాన వైకుంఠధామాలు, పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డుల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసి వాటిని పూర్తి చేసిందన్నారు. అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యం ఇచ్చిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఏజెన్సీ మారుమూల గ్రామాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయమని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రహదారుల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తుందన్నారు. మారుమూల గ్రామాలలో సైతం రవాణా సౌకర్యాన్ని మెరుగుపరిచేందుకు కోట్లాది రూపాయల నిధులను కేటాయించిందన్నారు. అనంతరం గిరి వికాస్ పథకం ద్వారా రైతులకు వంద శాతం సబ్సిడీతో మోటార్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి, జెడ్పి సిఇఓ అప్పారావు, డీఆర్డీఓ విద్యాచందన, పీఆర్ ఇఇ కెవికె శ్రీనివాస్, రఘునాథపాలెం ఎంపిపి గౌరీ, జెడ్పిటిసి ప్రియాంక, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# బోనకల్ ఉన్నత పాఠశాలకు మినరల్ వాటర్ క్యాన్లు "వితరణ"



**బోనకల్ జూన్ 17 (విజయం న్యూస్)**

బోనకల్ మండల పరిధిలోని బోనకల్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం పాఠశాల %బావీజ% చైర్మన్ గుగులోత్ నాగేశ్వరావు విద్యార్థుల త్రాగునీటి అవసరముల కొరకై ఎండలు ఎక్కువగా ఉండటంతో విద్యార్థిని విద్యార్థులకు ఎటువంటి ఆసౌ కర్యం కు గురి కాకుండా వారి తరగతి గదుల ముందే త్రాగునీటి క్యానులను చైర్మన్ సొంత ఖర్చులతో ఏర్పాటు చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎస్ఎంసి గూగులోత్ నాగేశ్వరరావు పాఠశాలకు సేవలు అందిస్తున్నందకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి రత్నకుమారి, ఎస్ఎంసి చైర్మన్ గుగులోత్ నాగేశ్వరావు, కే. శ్రీనివాస్, శారదా, విజయలక్ష్మి, సురేష్, శైలజ, రాఘవచార్యులు, గంటెల ఝాన్సీ, బండారు వెంకన్న, పి ఈ టి శ్రీనివాస్, సరోజ, సింగ్, ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, స్నేహితులు, తల్లిదండ్రులు పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ కూలీగా మారిన ఎమ్మెల్యే సండ్ర

**తల్లాడ జూన్17 (విజయం న్యూస్)**

తల్లాడ మండలం నూతనకల్ గ్రామంలో సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య ఉపాధి హామీ కూలీలతో కూలిగా జాలీగా గడ్డపార పట్టి మట్టిని పెకిలించి పెళ్ళలు తీసి ఉపాధి హామీ పనులు చేశారు. ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి ఉపాధి హామీ కూలీల కొరకు ఏర్పాటుచేసిన స్టీన్లెస్ స్టీల్ వాటర్ బాటిల్ మజ్జిగ, స్విట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ప్రతి ఏడాది ఉపాధి హామీ కూలీలను కలుసుకుని వారికి సహాయం అందించే కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తెలిపారు. పనులు బాగా నడుస్తున్నాయా పని దినాలు కలుగుతున్నాయా అంటూ ఆరా తీశారు. కూలీలందరికీ పని కల్పించాలన్నదే ప్రభుత్వ సంకల్పం అని అన్నారు.